# మిసిమి

మాసపత్రిక

"All that we are is the product of what we have thought"
- *Dhammapada*

సంపుటి 28 | జనవరి | సంచిక 1

ప్రధాన సంపాదకుడు
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

సంపాదకుడు
వల్లభనేని అశ్వినీకుమార్

సహాయ సంపాదకుడు
కాండ్రేగుల నాగేశ్వరరావు

సహకార సంపాదకులు
డా. వోలేటి పార్వతీశం
కరుటూరి విజయ్

సాంకేతిక సహాయకులు
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుర్రముద్దీన్ జీ షాన్,
వేముల రాణి

సంస్థాపక సంపాదకులు
రవీంద్రనాథ్ ఆలపాటి

*Printed & Published by*
**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536. Cell : 994 951 6567
E-mail : misimi_monthly@yahoo.in
misimi90monthly@gmail.com
www.misimimonthly.com
**e-magazine : www.kinige.com/misimi**
**facebook.com/misimimaasapathrika**
**https://twitter.com/MISIMIMONTHLY**

ప్రతి : ₹ 30/- సంవత్సరానికి : ₹ 360/-
విదేశాలకు ప్రతి : $ 3.00 సంవత్సరానికి : $ 36.00 (by Air Mail)

LIBRARY OF CONGRESS LCCN 91-903060

ISSN INTERNATIONAL STANDARD SERIAL NUMBER INTERNATIONAL CENTRE
ISSN 2454-4329

YouTube : Silver jubilee celebrations of MISIMI Telugu Monthly

## ఈ నెల...

కమ్మతెమ్మెరలు ........................................ 5
కాకతీయుల శాసనాలలో గ్రామనామాలు ........................ 7
- కొసరాజు వెంకటేశ్వరరావు
మహాభారతం - కుటుంబ వ్యవస్థ ............................ 12
- డా. వి.సి. వెంకటేశ్వర్లు
రహస్తంత్రి ఆ'మో'ద యోగ్యమే ............................ 17
- డా. రాళ్ళపల్లి సుందరం
ముదళాళ్వార్లు ........................................ 19
- ఆచార్య గల్లా చలపతి
పెండ్లిలో తాళి, మంగళసూత్రాల పాత్ర ...................... 23
- ఆచార్య కోసూరి దామోదరనాయుడు
శ్రీశైలం - ప్రాజెక్ట్ విశేషాలు .............................. 27
- కె. వెంకటేశ్వర్లు
తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో దేశీ కవిత్వం.. 36
- బి. నాగశేషు
స్వరకల్పన ............................................ 39
- డా. ఎం. పురుషోత్తమాచార్య
ప్రపంచ చరిత్ర - ప్రత్యక్ష సాక్షులు - 3 .................... 44
- ము.పా.సా. - ఎ.కె.
స్వర శిల్పి ............................................ 51
- డా. సంజీవదేవ్
సిరుల కాంతి - సంక్రాంతి ................................ 55
- బొజ్జగాని భీమమ్మ
అక్షరాల బాటసారి ...................................... 59
- డా. వోలేటి పార్వతీశం
పలనాటి వీర కథా చక్రం .................................. 62
- ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు
ఎమ్.ఎన్. రాయ్ - ఆంధ్ర పర్యటనలు ........................ 68
- నరిసెట్టి ఇన్నయ్య
ఆధునిక తెలుగు సాహిత్యం - మహిళా స్వేచ్ఛ - చైతన్యం.. 80
- డా. జె. కనకదుర్గ
తెలంగాణాలో సంస్కృత నాటకానికి తొలివేదిక .............. 87
- డా. జె. విజయ కుమార్‌జీ
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం -
ఆవిర్భావం - అభివృద్ధి .................................. 90
- ఆచార్య ఎమ్. శంకర రెడ్డి
గడీలలో దొరల పాలన. .................................. 93
- మహీధర రామశాస్త్రి

ముఖచిత్రం : యుగపురుషుడు
రెండవ అట్ట : గుడికి...
మూడవ అట్ట : గుడి నుంచి...
నాల్గవ అట్ట : సంక్రాంతి

చిత్రకారులు :
సనాతన దిండా
2, 4 శీలా వీర్రాజు
అమిత్ ధర్

వివరాలు : 50 వ పుటలో

అట్టతో కలిపి 100 పుటలు

# సిరుల కాంతి - సంక్రాంతి

- బి. భీమమ్మ

తెలుగువారి అతిపెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటిగా మూడు రోజులపాటుగా కొనసాగుతుంది. ఇది మార్గశిర పుష్యమాసాలలో సూర్యుడు ధనురాశి నుంచి మరకరాశిలోకి ప్రవేశించినప్పుడు వచ్చే పండుగ కాబట్టి సంక్రాంతిని "మకర సంక్రాంతి"గా పిలుస్తుంటాము, ధనుర్మాసం ఆరంభం నుండే పండుగ హడావిడి మొదలౌతుంది. అంటే ప్రతి ఏటా ఆంగ్ల సంవత్సరాది ప్రకారం జనవరి రెండవ వారంలో వచ్చే ఈ పండుగను ముగ్గులతో డిసెంబర్ మూడవవారం నుండే ఆరంభిస్తారని అర్థం. "సంక్రాంతి లక్ష్మిని నిలబెట్టారు" అంటూ మన సమాజంలో ముగ్గులు, గొబ్బెమ్మలు, పతంగుల సంప్రదాయాన్ని పాటించడం గమనించవచ్చు. అలాగే నెల రోజుల ముందునుండే హరిదాసుల ఆగమనాన్ని చూడవచ్చు. వీటన్నిటికీ మంచి కొందరు ధనవంతులు ఈ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పేదలకు డబ్బుతో పాటుగా ధాన్యాన్ని దానం చేయడం అనేది ఒక ఆనవాయితి కనిపిస్తుంటుంది.

దునుర్మాసం ఆరంభం సంక్రాంతి శోభ భాసిల్లడం ధనుర్మాస వ్రతాల్లో గమనించవచ్చు. దేవాలయాలు ఈ వత్రాలతో కిటకిటలాడుతుంటాయి. ముత్తయిదువలు ఈ వ్రతం సందర్భంగా ఎరుపు పసుపు వస్త్రాల్ని సంప్రదాయ సిద్దంగా అలంకరించి "లక్ష్మి" మాతగా పూజిస్తారు.

**సంక్రాంతి పురుషుడు :**

సంక్రాంతి పండుగ మూడు రోజులు, భోగి, మకరసంక్రాంతి, కనుమ పేర్లతో వైభవంగా జరుగుతుంది. భోగిపండుగరోజు భోగిమంటలు ఎంత ప్రధానమైనవో కొన్ని ప్రాంతాల్లో "సంక్రాంతి పురుషుడు" అంతే ప్రధానం, జానపదులు ఈ పురుషున్ని "సంకురమయ్య" "సంక్రమణ పురుషుడు"గా వ్యవహరిస్తుంటారు. సంక్రాంతి పురుషుడి ప్రతిమను తయారు చేసి, ఆప్రతిమ ఎదుట పిడకలతో నిప్పురాజేసి కొత్తకుండలో పాలుపొంగిస్తుంటారు. పొంగుతున్న పాలలో బియ్యం బెల్లముక్కు వేయడం ఒక ఆచారంగా కొనసాగిస్తుంటారు. సంక్రాంతి పురుషుడి ప్రతిమను ఒక్కొక్కరు ఒక్కో విధంగా తయారు చేస్తారు. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో కలశంపై కొబ్బరికాయను అలంకరించి సంక్రాంతి పురుషుడిగా ప్రాణప్రతిష్ట చేస్తారు. మరొకొన్ని చోట్లా పచ్చి కొబ్బరికాయను నవధాన్యాల్లో వుంచుతారు, ఇంకొన్నిచోట్లా ధాన్యాలకంకుల్ని ఒకచోట చేర్చి కట్టి "సంక్రాంతి పురుషుడి"గా భావిస్తారు. సంక్రాంతి పురుషుడ్ని ఆరాధిస్తే అతడు తమ ఇంటికి కొత్తవాహనం రూపంలోనో, ధాన్యరాసుల రూపంలోనూ, సంతానం రూపంలోనూ ఇలా ఏదో ఒక శుభ పరిణామ రూపంలో ఇంటికి అలరించి ఆనందాన్ని నింపుతాడని ఒక నమ్మకం.

**భోగి మంటలు, భోగిపళ్ళు :**

ఇంట్లో పాత వస్తువుల్ని పనికిరాని వస్తువుల్ని భోగిమంటలుగా వేస్తారు, ఇలావేయడం వల్ల ఇంటి సమస్యలు కాలిపోయి పరిస్థితులు చక్కబడుతాయని నమ్ముతారు. పనికిరాని వస్తువుల్ని తగలెయ్యడం అంటే మనకు వున్న కష్టాల్ని తగిలెయ్యడమే అనేది ఒక భావన. ఈమంటల ముందు అందరు కలిసి చలికాచుకోవడం ఒక సరదా ప్రక్రియ. చంకలెగరేసే సంక్రాంతి, చలి భోగిమంటల ముందు కూర్చుంటే బలాదూర్ అవుతుంది.

భోగిపళ్ళు పోసే సంప్రదాయం ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణలో అక్కడక్కడా కనిపిస్తుంది. భోగి పళ్ళల్లో నాణాలు, నవధాన్యాలు, రేగిపళ్ళు, పూలరెక్కలు, అక్షింతలు, చెరుకుముక్కలు శనగలు, వేరుశనగలు... కలుపుతారు. భోగిపళ్ళు పోయడం అంటే పిల్లల్ని ఆశీర్వదించడం, ఈ బోగిపళ్ళు పోయడంలో కొన్ని నమ్మకాలు వున్నాయి. తలమీద "బ్రహ్మరంధం" వుంటుంది. కాబట్టి భోగిపళ్ళను తలమీద నుండి పోస్తే పిల్లలు ప్రేరేపితమై జ్ఞానవంతుల అవుతారని ఒక నమ్మకం. అలాగే ఇంకోవిధమైన నమ్మకాన్ని పరిశీలిస్తే నాణాల కారణంగా పిల్లలు లక్ష్మీపుత్రులు అవుతారని, ధాన్యాల కారణంగా తిండికి ఇబ్బందులుపడరని,

గంటలతో గజ్జెలతో అలంకరిస్తారు. రంగు రంగుల దారాలతో తయారు చేసిన మాలలను తలలో వేస్తారు, కొమ్ములకు రంగులువేసి పూలమాలలు చుడతారు. ఎద్దుల్ని ఈ అలంకరణకు ముందు నదీస్నానం చేయిస్తారు. నదులు దగ్గరగా లేనివాళ్ళు కర్పూరం కలిపిన నీళ్ళతో ఎద్దుల్ని కడుగుతారు. వ్యవసాయదారులు ఎద్దుల్ని అలంకరించినట్టుగా గొల్లలు తమ గొర్రెల్ని, మేకల్ని అలంకరిస్తారు. ఇవి మందలుగా వుంటాయి కాబట్టి, కొన్ని గొర్రెలు/మేకల చొప్పున ఎంపిక చేసుకుని అలంకరిస్తారు. మిగత మేకలకు గొర్రెలకు ఒంటికి రంగులతో వాతగా గీతపెడ్తారు. ఇందువల్ల తమ జీవాలను సులువుగా గుర్తించుకునే వీలు కలుగుతుంది. కొన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగ రోజు ఎద్దుల పందాలు జరుగుతాయి. వీటితో పాటుగా గొర్రెపొట్టేళ్ళ పందాలు కూడా జరుగుతాయి. ఆంధ్ర ప్రాంతంలో కోళ్ళ పందాలు నేటికినీ ఒక పెద్ద హంగామగా జరుగుతూ కొంత నష్టాన్ని కలిగిస్తున్నందుకు ప్రభుత్వం ఈ కోళ్ళపందాల్ని నిషేదించే ప్రయత్నంలో కూడా వుంది.

**గొబ్బి-గౌరి వ్రతాలు :**

సంక్రాంతి పండుగ అంటేనే గొబ్బెమ్మలు పండుగ, ముగ్గులు, వేసాక ఆ ముగ్గులో ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మల్ని వుంచడం ఒక సంప్రదాయం. అలాగే గొబ్బెమ్మ పేరిట గొబ్బిదానంగా బెల్లాన్ని, నువ్వుల్ని గుమ్మడికాయల్ని పేదవాళ్ళకు దానం ఇస్తుంటారు. ఇక "గొబ్బి-గౌరి" వ్రతం గమనిస్తే భోగి పండుగ సాయంత్రం మండపాన్ని రకరకాల పువ్వులతో, తోరణాలతో, కాలానుగుణంగా దొరికే పండ్లు కూరగాయలతో, చెరుకు గడ్డలతో మండలపాన్ని అలంకరిస్తారు, మండపం మధ్యలో బంకమట్టితోగాని, పసుపు ముద్దతోగాని గొబ్బిలక్ష్మిని తయారు చేసి ప్రతిష్టిస్తారు. రాత్రి బాగా పొద్దుపోయే వరకు భజన గీతాలతో సహస్త్రనామాలతో స్తుతి గేయాలతో అమ్మవారిని అర్చించి, చివరగా పవళింపు సేవతో నిద్రపుచ్చుతారు. మళ్ళి ప్రభాతవేళ సుప్రభాత సేవలో అమ్మవారిని మేల్కొల్పుతారు. ఇలా కనుమ వరకు జరుగుతుంది. కనుమ మరుసటిరోజు అంటే నాల్గవరోజను మండపాన్ని అలంకరించిన కూరగాయలతో కులకూర వండుతారు. దీనినే "గొబ్బికూర" అంటారు. తర్వాత గొబ్బిలక్ష్మిని ముత్తయిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇదే సంక్రాంతి రోజుల్లో జరిగే గొబ్బివ్రతం ఈ వ్రతాన్ని పెళ్ళికావల్సిన ఆడపిల్లలు, సుమంగుళులు, సంతానభాగ్యాన్ని ఆశించే వాళ్ళు తప్పనిసరిగా ఆచరిస్తారు. ఈవిధంగా తెలుగువారి సంక్రాంతి సిరులకాంతిగా కొనసాగుతుంది.

**ముగింపు :**

సంక్రాంతి పండుగ వ్యవసాయదారుల పండుగ. గ్రామీణ ప్రాంతాల్లో గమనిస్తే నంక్రాంతికి ధాన్యపుగవిసెలు నిండివుంటాయి. సంక్రాంతి సంప్రదాయాల్ని గమనిస్తే గ్రామీణ నేపథ్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. ఇండ్లు వూళ్ళు బంధువులతో ఆడపడుచులతో కొత్త అల్లుళ్ళతో కళకళలాడుతుంటాయి. ఇంగ్లీషు సంవత్సరాది ప్రకారం ఇది కొత్త సంవత్సరంలో వచ్చే తొలి పండుగ కాబట్టి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. పిల్లలకు సెలవులు కూడా వుంటాయి. కాబట్టి వారి ఆనందానికి అవధులు వుండవు. ప్రపంచం ఎంత ఆధునికంగా మారినా, కాలక్రమంలో ఎన్ని సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోయిన సంక్రాంతి శోభ మాత్రం పదిలంగానే వుండటం విశేషం.

బొజ్జగాని భీమమ్మ
హైదరాబాద్.
ఫోన్ : 846 406 7373.



సంక్రాంతి లక్ష్మి

# మిసిమి




మాసపత్రిక. జనవరి. 2017 ₹ 30

ISSN 2454–4329

# రవీంద్ర సాహితి

# RAVINDRA SAAHITI

## తెలుగు సాహిత్యం - విశ్వకవి రవీంద్రుని ప్రభావం

జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక (28,29 జనవరి 2017)

(ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, ఎన్.టి.ఆర్. ట్రస్ట్ సౌజన్యంతో)

(A Special Issue on "TAGORE's INFLUENCE ON TELUGU LITERATURE"
National Seminar Research Papers held on 28,29th Jan 2017)




సంపాదకులు :
డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్
సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

- పాద రాజేశ్వరరావు 140-144
25. తెలుగులో బాలసాహిత్యం – రవీంద్రుని ప్రభావం – దా॥ కొండపల్లి నీహారిణి 145-150
26. రవీంద్రుని అనుసరించిన భావ కవులు – దా॥ దాలిబాని సుశీల 151-153
27. రవీంద్ర వ్యాసావళి – రాయప్రోలు అనువాదం – దా॥ మన్నెమోని కృష్ణయ్య 154-157
28. బెజవాడ గోపాలరెడ్డి రచనల్లో కాలతత్త్వ పరిశీలన – దా॥ భాస్కర్ యాదవ్ 158-163
29. రవీంద్రనాథ్ టాగూర్ – ప్రియమైన రాణి కథ – విశ్లేషణ – దా॥ దీరావత్ మంగమ్మ 164-167
30. రవీంద్రనాథ్ టాగూర్ – స్వాగతం – కథ విశ్లేషణ – పార్వతి 168-173
31. రవీంద్రనాథ్ టాగూర్ – అస్థిపంజరం కథ – విశ్లేషణ – ఉపేంద్ర 174-177
32. రవీంద్రనాథ్ టాగూర్ – సంపాదకుడు కథ – విశ్లేషణ – దర్గాపాషా మహమ్మద్ 178-179
33. తెలుగు సాహిత్యంపై విశ్వకవి రవీంద్రుని ప్రభావం – ధనావత్ జయరాం 180-182
34. ఠాగూర్ గీతాంజలి – భక్తి తత్వం – దర్శనం జాన్ 183-185
35. రవీంద్రనాథ్ ఠాగూర్ మానవాళికిచ్చిన సందేశం – బి. కమల 186-188
36. రాయప్రోలుపై రవీంద్రుని ప్రభావం – ధనావత్ రాందాస్ 189-193
37. రవీంద్రుని విదేశి యాత్రలపై సాహిత్య ప్రభావం – దా॥ బి.వి.వి. బాలకృష్ణ 194-197
38. రవీంద్రుని తత్త్వ భూమిక – ఇసరం శ్రీనివాస్ 198-201
39. ఠాగూర్ దేశభక్తి – ప్రకృతి ఆరాధన తత్వం – మంగళగిరి శ్రీనివాసులు 202-205
40. తెలుగు సాహిత్యం – రవీంద్రుని ప్రభావం – దా॥ కె. వేంకటేశ్వర్లు 206-209
41. విశ్వకవి రవీంద్రుడు : కార్మికుల స్వర్గాన కళా ప్రియుడు – దా॥ఎమ్.పద్మగౌరి 210-213
42. చలంను ప్రభావితం చేసిన 'విశ్వకవి రవీంద్రుని' భక్తితత్వం – దా॥ బి. భీమమ్మ 214-217
43. దేశంమెచ్చిన కవి – రవీంద్రుడి "చిరుపాపలు" (కథ) – భీమమ్మ బిందు 218-221
44. రవీంద్రనాథ్ టాగూర్ – పరమ దృశ్యం కథ – విశ్లేషణ
45. రవీంద్రుని గీతాంజలి – బెల్లకొండ రామదాసు అనువాదం – పరిశీలన – దా॥ వై.వి.సి.హెచ్. లీలా పద్మజ 222-227
46. తూర్పు-పశ్చిమ దేశాల సాహిత్య వారధి రవీంద్రనాథ్ ఠాగూర్ – నందిగామ నిర్మల కుమారి 228-231
47. ఒద్దిరాజు సోదరుల నౌకాభంగం – పరిచయం – రంగరాజు పద్మజ 232-239
48. The legacy of Rabindranath Tagore literature influence on Telugu region during Colonial period – **Seelam Srinivasa Rao** 240-244
49. Mysticism in Tagore's Gitanjali – **S. Nagendra** 245-247

ISBN : 978–93–5200-...

# 43. దేశంమెచ్చిన కవి - రవీంద్రుడి “చిరుపాపలు” (కథ)

డా॥ బి. భీమమ్మ
సి–4, రూపాలి అపార్టుమెంటు
స్ట్రీట్ నె.9, ఒలంపియాడ్ స్కూల్ దగ్గర
తార్నాక, హైదరాబాద్.
చరవాణి: 8464067373.
Email: bheemabojaosmania@gmail.com

దేశభక్తి, దైవభక్తి రెండు మేళవించిన అత్యున్నత మనస్తత్వం కలిగిన మహామేధావి రవీంద్రనాథ్ ఠాగూర్! జాతిని సంఘటితం చేసిన జాతీయగీతాన్ని రచించిన చిరస్మరణీయుడిగా వీరు తరతరాలకు ఆదర్శప్రాయుడు. 1861 మే 7న దేవేంద్రనాథ ఠాగూర్, శారదదేవీలకు 14వ సంతానంగా జన్మించిన ఠాగూర్ చిన్ననాటి నుండే ప్రకృతి ప్రేమికుడు. నిరాడంబరుడు. ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ అందరితో స్నేహభావాన్ని కలిగివున్న మానవతావాది.

రవీంద్రుడి తల్లిదండ్రులు భారతీయ సంస్కృతి సంప్రదాయాల్ని కళల్ని అమితంగా అభిమానించేవారు. ఈ సద్గుణాల్ని తల్లిదండ్రుల ద్వారా సంపాదించుకున్న రవీంద్రుడు తనదైన మేధోసంపత్తితో కవితల్ని కథల్ని నవలల్ని రచించాడు. చిత్రకళా చాతుర్యాన్ని సముపార్జించుకున్నాడు. నాటకంలో అందెవేసిన చేయిగా పేరు సంపాదించుకున్నాడు. సంగీత పరిజ్ఞానాన్ని సైతం సంపాదించుకుని బహుముఖ ప్రజ్ఞాశాలిగా జాతి మెచ్చిన కవిగా చరిత్రలో సుస్థిర స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

1913 లో రవీంద్రుడి “గీతాంజలి”కి ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతి వచ్చింది. వీరి “వాల్మీకి ప్రతిభ” నాటకం ప్రేక్షకులిన వీపరీతంగా ఆకర్షించింది. ఇదే సమయంలో రచించిన “సంధ్య సంగీత” రూపకం వీరి ప్రతిభకు కొలమానంగా నిలిచింది. 1919 లో వీరి స్థాపించిన “శాంతినికేతన్” ద్వారా ఎందరో విద్యార్థులు విభిన్నకళల్ని అభ్యసించార. కవిత్వమే పరమావధిగా తనకంటూ ఒక ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్న రవీంద్రుడిలో మార్పు రావాలంటే “పెళ్ళి” ఒక్కటే పరిష్కారంగా తల్లిదండ్రులు భావించి మృణాళిని దేవిని రవీంద్రుడి జీవితంలోకి అర్థాంగిగా తీసుకొచ్చారు. కాని రవీంద్రుడు తన కవితామాయతో భార్యకు సైతం కవిత్వాలపై అనురాగాన్ని కల్పించి ఆమె సహకారంతో అనేక కవితలను వెలువరించాడు. ఈ క్రమంలో వీరు రచించిన ఇతర నాటకాలు “పోస్టాఫీసు”, “విసర్జన”, “శరదోత్సవ్”, “ముక్తధార”, “నటీర్‌పూజ”, “ప్రకృతి–ప్రతీక”, “కచదేవయాని”, “చిత్రాంగద”... మొదలగునవి వీరికి మంచిపేరు ప్రఖ్యాతుల్ని తెచ్చిపెట్టడమేకాదు. వీరి సాహిత్య అభిరుచికి కొలమానంగా నిలిచాయి. అలాగే వీరి గోరా నవల భారతీయ సాహిత్యంలో ముఖ్యంగా నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియావాసిగా ఎందరికో ఆదర్శవాదిగా, మార్గదర్శకమైన రవీంద్రుడు సకల కళా ప్రావీణ్యుడు. అవును! తన 70వ ఏట చిత్రకళను అభిమానంగా అభ్యసించి ఆచరించిన సృజనశీలి!

ISBN : 978–93–5268–551–6

శక్తివంతమైన ఆయుధం "స్త్రీ" అనే వాస్తవాన్ని ఇంద్రుడికి గుర్తుచేస్తుంది. అప్పుడు ఇంద్రుడు తనలో తనే పథక రచనకు పూనకుంటాడు.

యువక సన్యాసి ఘోర తపస్సులో ఒక అధ్యాయం ముగుస్తుంది. అప్పటికీ అమ్మాయి శరీరం నవయవ్వనశోభను సంతరించుకుంటుంది. ఆ యువక సన్యాసి అడవిలో మరింత దూరం వెళ్ళి ఘోరతపస్సును సాధించాలని సిద్దపడుతూ కళ్ళు తెరుస్తాడు. ఎదురుగా కనిపించినా అమ్మాయి అతడికి ఆ సమయంలో ఒకమాయా సంగీతలా కనిపిస్తుంది. అద్భుత సౌందర్యంతో అతడి మదిలో ఏదో తెలియని కదిలికలను తెస్తుంది. ఆదివ్య సుందర విగ్రహం అతడిని కాసేపు తన్మయావస్థలోకి నెట్టేస్తుంది. ఆ తర్వాత అతడు తనని తాను నిగ్రహించుకుని "నేను చాలాదూరం వెళ్ళాలి" అని చెప్తాడు. "అప్పుడామె కనీసం ఈ దర్శనభాగ్యం కూడా లేకుండా నాకు దూరంగా వెళ్తారా" అంటూ అతడిని ప్రాధేయపూర్వకంగా అడుగుతుంది. అతడు ఆమె కోరిక మన్నిస్తాడు. కాని చివరకు ఆమె ఆలోచించి "స్వామివారు ముక్తిసాధన కోసం ప్రయత్నిస్తుంటే నేను అడ్డు చెప్పడం భావ్యంకాదని నిర్ణయించుకుంటుంది. దీంతో ఆమె ఇక అతడితో ఆశీర్వాదం తీసుకుని తనే దూరప్రాంతానికి పయనమౌతుంది. యువకుడు తపస్సును ఆరంభించి ముగిస్తాడు. ఇంద్రుడు అతడికి ప్రత్యక్షమై "నీవు జయించావు స్వర్గాదిపత్యం సాధించావు" అంటాడు. కాని ఆయువకుడు స్వర్గాన్ని తిరస్కరిస్తూ కట్టెలవారి అమ్మాయిని కోరుకోవడంతో కథ ముగుస్తుంది. ఇంద్రుడు తన పథకం జయించినందుకు సంతోషంగా స్వర్గానికి వెళ్ళిపోతాడనేది చెప్పకనే అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా ఈ కథ ఒక అద్భుతమైన ప్రేమను ఆవిష్కస్తూనే, ఆడదాని సమ్మోహనశక్తిని తెలియజెప్పింది.

**ముగింపు :** రవీంద్రుడి "చిరుపాపలు" కథ పూలకొమ్మలు అలవోకగా వూగుతూ సుతిమెత్తని పరిమళాల్ని వెదజల్లినంత హాయిగా వున్నది. కథలో యువకుడు స్వర్గాన్ని తిరస్కరించడం, అమ్మాయినే కోరుకోవడం, సాధారణ మనిషి జీవితాన్ని ఆవిష్కరించడం. యువకడు స్వర్గాదిపత్యం పొందితే మానవ ప్రపంచం అలౌకికమౌతుందని, సాధారణ జీవితంలోని ఆనందాలకు, అనురాగాలకు విఘాతం కలుగుతుందని, మానవ జీవితం అల్లకల్లోలం అవుతుందని, ఇంద్రుడు తెలివిగా మనిషి జీవితాన్ని సుఖమయం చేయడం కోసం మేనక చలువతో తెలివిగా ప్రవర్తించాడని ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. ఆ యువకుడి జీవితంలో సప్తవర్ణాల ఆనందం కంటే ఆ అమ్మాయే ముఖ్యమైనదనీ అర్థం చేసుకోవచ్చు. గొప్ప ప్రేమ, గొప్ప అనురాగం, గొప్ప సంసారం వున్నప్పుడే మానవజీవితం ధన్యం అవుతందని, ఈ కథలో స్పష్టంగా కనిపించి సన్యాసి – అమ్మాయి గొప్ప జంటగా మనకు అగుపిస్తారు.

# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, ఫిబ్రవరి, 2018 ₹30

ISSN 2454–4329

# మిసిమి

## ఫిబ్రవరి 2018 నెల సూచికలు...




కమ్మతెమ్మెరలు : ఉత్తరాలు... 5

రుక్మిణీదేవి అరుండేల్ : ప్రొ. రావినూతల సత్యనారాయణ... 7

సప్త సహోదరీల ప్రాంతం – ఈశాన్య భారతం : ముకుంద రామారావు... 16

అధ్యాపక త్రయం : యం.వి. భారతలక్ష్మి... 21

అవధాని దిగ్గజం : డా. కోడూరు ప్రభాకరరెడ్డి... 29

సాదత్ హసన్ మంటో : డా. దేవరాజు మహారాజు... 34

బాదామి చాళుక్యులు – వేంగి చాళుక్యులు : అరుణ పరిటి... 39

సరస సాహిత్యం : చెళ్ళపిళ్ళ సన్యాసిరావు... 48

జానపద జావళీలు : డా. పిన్ని చక్రపాణి... 51

తెలంగాణ నాటక సూచిక – పొట్లపల్లి రామారావు : డా. జె. విజయ్‌కుమార్‌జీ... 56

కావ్యము – నాటకము : సత్యనారాయణ చౌదరి... 62

తస్లిమా నస్రీన్ ప్రసంగ వ్యాసం : ముక్తవరం పార్థసారథి... 65

సాల్ – డేవిడ్ : కోడూరు పుల్లారెడ్డి... 69

భాగమతి : డా. ఎం. పురుషోత్తమాచార్య.... 72

గిరిజన సంగీత వాయిద్యాలు : బొజ్జగాని భీమమ్మ... 74

మట్టి పొరలు : నాగరాజు రామస్వామి... 80

మా పిన్ని పల్లె – పెన్నేపల్లి : వి. వరలక్ష్మి... 84

జానపదుల ఇసిరెలు : డా. బాసని సురేష్... 89

హరమేఖలా : సాయిబాబా. ఐ... 92

వేదిక : రాయవరపు సత్యనారాయణ... 94












చిత్రాలన్నీ జాకీ లూయీ డేవిడ్ వేసినవే



జాకీ లూయీ డేవిడ్ (స్వీయ చిత్రం)

హెలెన్ – పారిస్



ముఖచిత్రం : జాకీ లూయీ డేవిడ్ (స్వీయ చిత్రం)

రెండవ అట్ట : హెలెన్ – పారిస్

మూడవ అట్ట : జినాడ్ – చార్లో బోనపార్టి

నాల్గవ అట్ట : మేడమోయిజలే గిమార్డ్ (టెర్ప్‌షోర్)

జినాడ్ – చార్లో బోనపార్టి





మేడమోయిజలే గిమార్డ్ (టెర్ప్‌షోర్)

# గిరిజన సంగీత వాయిద్యాలు

– బి. భీమమ్మ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి మొత్తం 38 గిరిజన జాతులు వున్నట్టుగా ప్రభుత్వ రికార్డులు తెలియజేస్తున్నాయి. ఈ జాతులు వేటికవే ప్రత్యేకతను సంచరించుకుని మనుగడ సాగిస్తున్నాయి. జాతుల మధ్య వైవిధ్యం ఎంత స్పష్టంగా వుంటుందో, వారు ఆచరించే కళారూపాల మధ్య కూడా అంతే వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది. అడవులతో మమేకమై కొండ ప్రాంతాలకు దగ్గరగా నివసించే విధానంలో అందం జీవనశైలి మాత్రం ఒక్కటే. కాబట్టే గిరిజనులుగా వీళ్ళు వాసికెక్కారు. ఆదిమజాతులుగా ఆదివాసీలుగా గుర్తింపబడుతున్న గిరిజన కళారూపాలు గురించి, వారు ఉపయోగించే సంగీత వాయిద్యాల గురించి సామాన్యులకు పెద్దగా తెలియదు.

ఈ క్రమంలో వారి వారి కళారూపాల్ని సంగీత పరికరాల్ని ఒకసారి గమనిస్తే ఆసక్తికరమైన అంశాలు తెలుస్తుంటాయి. ముఖ్యంగా ఇరు తెలుగు ప్రాంతాల్లో నివసించే వివిధ గిరిజన తెగలు, వారి వారి కళారూపాలు ప్రత్యేకతను సంతరించుకుని వున్నాయి. ఆదివాసీల జిల్లాగా గణతికెక్కిన ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో మధురాలు, కొలాములు, గోండులు, ప్రధానులు, దండారీలు, ఆంధ్రులు పేర్లతో గిరిజనులు జీవిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో "నాయికపోడులు" నివసిస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఏజెన్సీ ప్రాంతాల్లో కొండరెడ్లు కోయలు నివసిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకా నల్లమల అటవీ ప్రాంతంలో చెంచులు నివసిస్తున్నారు. తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల్లో లంబాడీలు, ఎరుకలు, యానాదులు నివసిస్తున్నారు.

**గోండుల "గుసాడి" నృత్యం:**

ఆదిలాబాద్ ప్రాంతంలో నివసించే గోండులను రాజగోండులుగా పిలుస్తుంటారు. వీరు "గుసాడి" నృత్యాన్ని పర్వదినాల్లో ఆచరిస్తుంటారు. దీపావళి వీరికి పెద్ద పండుగ. దీపావళి సమయానికి పంటలు చేతికి రావడంతో "లక్ష్మీదేవి"ని ఆహ్వానిస్తూ వీళ్ళు గుసాడి నృత్యాన్ని ఆనందోత్సాహాలతో ఆచరిస్తారు. ఈ నృత్యాన్ని చేసేప్పుడు వుపయోగించే సంగీత పరికరలు వస్త్రాలంకరణలు ఎంతో వైవిధ్యాన్ని కలిగి వుంటాయి. ముఖ్యంగా గిరిజనులు ఉపయోగించే సంగీత వాయిద్యాలు వారి సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా వుంటాయి. ఆటవికులు ఉపయోగించే సంగీత వాయిద్యాలు అటవికమైనవి. వీటిని "ట్రైబో ఇనుస్ట్రుమెంట్స్" అంటారు. వీటిలో శబ్ద వాయిద్యాలు తంత్ర వాయిద్యాలు ప్రధానంగా వుంటాయి. గోండులు గుసాడీ నృత్య సమయంలో అతిథులుగా పొరుగు గ్రామాలకు తరలివెళ్ళి అక్కడ వున్న తమ తెగల వారితో మమేకమై సమిష్టిగా విందు వినోదాలతో పాటుగా నృత్యాన్ని ఆచరిస్తుంటారు. ఈ క్రమంలో గుసాడీ నృత్యాన్ని అనేది 20, నుండి 40 మందిదాకా కలిసి కొనసాగిస్తుంటారు. ఈ సమయంలో ప్రధానంగా తప్పెట్లు, కొమ్ము బాకాలు, వారి సంగీత వాయిద్యాలుగా వినియోగించబడుతుంటాయి. ఈ విధంగా గుసాడి నృత్యం ఒకే గ్రామంలో కాకుండా వివిధ ప్రాంతాల్లో నివసించే జాతి సమైక్యతకు నిదర్శనంగా పలు గ్రామాల్లో కలిసి కట్టుగా కొనసాగుతుండటం గమనించాల్సిన విషయం.

**వేషధారణ:** గుసాడి నృత్యం సమయంలో ధరించే

సమయంలో కొారువలు ప్రత్యేకంగా పెద్ద పెద్ద కొమ్ములు ధరిస్తారు. కొమ్ములపైన నెమలి పింఛాలు ధరిస్తారు. నెమలి పింఛాల్ని, కొమ్ముల్ని కలుపుతూ తలకు తలపాగా ధరిస్తారు. చేతిలో డోలు వుంటుంది. ఇది పురుషుడి అలంకరణ. స్త్రీలు రంగు రంగుల చీరలు, కొప్పులు, గాజులు, పురుషులు ధరిస్తారు.

***సంగీత పరికరాలు:*** కొమ్ము నృత్యం సమయంలో ఉపయోగించే చర్మ వాయిద్యాలు, డోలు తప్పెట్లు సన్నాయి మొదలగునవి. డోళ్లు వివిధ పరిమళాల్లో వుంటాయి. అలాగే వివిధ ఆకారాల్లో వుంటూ వైవిధ్యమైన శబ్దాలు చేస్తాయి. డోళ్ళను వాయించడానికి కర్రల్ని బిళ్ళల్ని ప్రత్యేకంగా ఉపయోగిస్తారు.

***చెంచుల నృత్యం:*** గిరిజన జాతుల్లో అతి పేద జాతిగా చెంచుల్ని చెప్పుకోవచ్చు. తెలుగు ఇరు ప్రాంతాల్లో నివసించే చెంచులు ప్రాంతాలు వేరైనప్పటికీ ఒకే విధమైన సంస్కృతి సంప్రదాయాల్ని కలిగి వుంటారు. వీళ్ళకు భక్తి చాలా ఎక్కువ. శివుడ్ని ప్రత్యేకంగా ఆరాధిస్తారు. లక్ష్మీనరసింహస్వామిని కులదైవంగా కొలుస్తారు. పర్వదినాల్లో నృసింహుడిని శివుడ్ని లక్ష్మి మాతను ఆరాదిస్తూ పాటలు పాడుతూ ప్రత్యేకంగా నృత్యాలు చేస్తారు. స్త్రీలు, పురుషులు కలసికట్టుగా నృత్యం కొనసాగిస్తారు. వీరి నృత్యాన్ని చెంచిత నృత్యం అంటారు.

***ఎరుకల వారి కోలాటం:*** స్త్రీలు, పురుసులు, కలసికట్టుగా చేసే ఎరుకల కోలాటం ఎంతో అందంగా వుంటుంది. పర్వదినాలలో చేసే వీరి కోలాటానికి ప్రత్యేక శిక్షణ వుంటుంది.

***వేషాధారణ - సంగీత పరికరాలు:*** స్త్రీలు, పురుసులు ఒకే రంగు వస్త్రాలు ధరిస్తారు. కాళ్ళకు గజ్జలు ధరిస్తారు. స్త్రీలు ప్రత్యేకంగా కొప్పులు కట్టి పూలు ధరిస్తారు. కోలాట సమయంలో కర్రలు మాత్రమే ఉపయోగిస్తారు.  ప్రత్యేకంగా ఎరుకల వాళ్ళు సోదె చెప్పేప్పుడు "సితార" అనే తీగ వాయిద్యాన్ని ఉపయోగిస్తారు.

***గిరిజనుల సంగీత వాయిద్యాలు:*** గిరిజనులు అడవులకు దగ్గరగా గిరి ప్రాంతాల్లో నివసిస్తూ నాగరిక సమాజంలో సంబంధం లేకుండా, తమదైన సంస్కృతీ సంప్రదాయాల్ని ఆచరిస్తున్నారు. వీరు ఉపయోగించే సంగీత వాయిద్యాలు గిరిజన సంప్రదాయ రీతికి నిదర్శనంగా వుంటాయి. గుమేళా, ఒగ్గుడు, కిరిడి, డస్నా, తుహము, వెట్టి (తరుబల), డోలు, టాబోర్, గోగోడ్ రాజన్, పారు, నాగస్వండి, డగుల బరాయి, వెదురు పిల్లనగ్రోవి, తేతిడి, పనార్, కిన్నెర, కింగ్రి, మొదలగు సంగీత వాయిద్యాలు ప్రత్యేకంగా చెప్పుకోదగినవి.

గిరిజనులు, ఆదివాసులు, ఆటవికులు, అన్నీ ఒకే అర్థాన్ని ఒకే విధమైన జీవన విధానాన్ని తెలియజేసే పదాలు. కొండప్రాంతాలకు దగ్గరిగా నివసిస్తారు కాబట్టి గిరిజనులుగా, మొదటి నుండి అతి ప్రాచీనకాలం నుండి మనుగడ సాగిస్తున్నారు. కాబట్టి ఆదివాసులుగా, అనాగరికులుగా అడవుల్లో నాగరిక సమాజానికి దూరంగా వుంటారు కాబట్టి ఆటవికులుగా, గిరిజన తెగలు పిలవబడుతున్నాయి. గిరిజనులు నిరక్షరాస్యులైనప్పటికీ తమ సంస్కృతి సంప్రదాయాల్ని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రవర్తిస్తారు. వీరి కళారూపాలు, వీరు సంగీత పరికరాలు వీరి ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గిరిజనులు కొందరు అక్షరాస్యులు అయినప్పటికీ సంప్రదాయాల విషయంలో పూర్వీకుల్ని ఆచరిస్తారు. ముఖ్యంగా గిరిజన కళారూపాలు ప్రత్యేకమైనవి. బోధనా ప్రధాన మైనవి. కాబట్టే వీరి గురించి ప్రత్యేకంగా పరిశోధనలు జరుగుతున్నాయి. వ్యాసాలు విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.

బొజ్జగాని భీమమ్మ
హైదరాబాద్, ఫోన్: 846 406 7373.

Vol No. : 4 Issue No : 1 Feb. 2018 ISSN No. : 2[illegible]

NIERJ

# NEW INTERNATIONAL EMERGENT RESEARCH JOURNAL

UGC Approved List No. 63847



♦ Chief Editor ♦

**Asst. Prof. A . V. Hingmire**

Prathmesh Prakashan

Prathmesh Prakashan, Aurangabad

| | |
|---|---|
| 10 | A STUDY OF EMOTIONAL INTELLIGENCE OF INTERMEDIATE STUDENTS IN MAHABUBNAGAR DISTRICT<br>K. ASHOK |
| 11 | భక్త రామదాసు సాహిత్యం - విశిష్టత<br>బొడిగె సాగర్ |
| 12 | 'ఎల్లి' నవల పాత్రలు - ఎరుకల వారి జీవన చిత్రణ<br>డా॥ బొజ్జగాని భీమమ్మ |
| 13 | తెలంగాణ ఉద్యమ కైత<br>జి. శంకర్ (పరిశోధక విద్యార్థి),తెలుగు శాఖ,ఉ.వి. |
| 14 | अंबाजोगाई तालुक्यातील ग्रामीण भागातील जिल्हा परीषद शाळेतील मुलींच्या कौटुंबिक वातावरणाचा शैक्षणिक प्रगतीवर होणारा परीणाम अभ्यासणे<br>प्रा. पोर्णिमा पांडुरंग तिडके |
| 15 | సామెతలు, పొడుపు కథలల్లో సాంస్కృతిక ప్రతీకలు<br>మద్దిరాల వెంకటరెడ్డి |

ORIGINAL ARTICLE

# 'ఎల్లి' నవల పాత్రలు - ఎరుకల వారి జీవన చిత్రణ

డా॥ బొజ్జగాని భీమమ్మ
సి-4, రూపాలి అపార్ట్‌మెంట్స్,
స్ట్రీట్ నెం. 9, తార్నాక,
హైదరాబాద్-500017.

1960 దశకంలో నవలా ప్రక్రియలో స్త్రీలు తమదైన ముద్రవేసుకుంటూ విజృంభించారు. అంతకు ముందెన్నడులేని చైతన్యం ఈ దశాబ్దంలో కనిపించింది. స్త్రీల భావాల్ని, ఆవేశాన్ని, అనురాగాన్ని, వివిధ కోణాల్లో, వివిధ జీవన శైలుల ఆలంబనగా వ్యక్తీకరించడానికి మహిళా రచయితులకు "నవలా ప్రక్రియ" ఒక సాధనం అయ్యింది. ఈ విప్లవాత్మకమైన మార్పు అనేకానేక విమర్శలకు హేళనళకు ఒడిదుడుకులకు గురికాబడతూ నిలదొక్కుకోగలిగింది. స్త్రీ శక్తి అసమానమైనదనే వాస్తవం ఈ నవల ద్వారా మరోసారి నిరూపించబడిందని అర్థం చేసుకోవచ్చు. మహిళలు రాస్తున్నారు కాబట్టి నవలా ప్రక్రియ కాలక్షేపపు ప్రక్రియగా ఎగతాళి చేయబడినచోటే, శక్తివంతమైన రచనలు వెలుగుచూసి నవలా ప్రక్రియ మహిళల చేతుల్లో ఒక శక్తివంతమైన ప్రతిభావంతమైన ప్రక్రియగా గుర్తింపు పొందగలిగింది. ఈ క్రమంలో వచ్చిన నవలే అరుణ "ఎల్లి' నవల.

## రచయిత్రి పరిచయం :

విప్లవోద్యమ చైతన్యం నుండి పుట్టిన మహిళావాద రచయిత్రి అరుణ. నవలా ప్రక్రియలో వీరిని అరుణతారగా అభివర్ణించవచ్చు. దళిత స్త్రీవాద రచయిత్రిగా "ఎల్లి" నవల ద్వారా తనకంటూ విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న అరుణ ఇప్పుడు ఎందరికో ఆదర్శప్రాయం, ఆమె నవల ఒక పరిశోధనాంశం. ఆమె పాత్రలు వ్యాస విశ్లేషణలు, సమాజంలో అట్టడుగు జీవితాల్ని దగ్గర్నుండి చూసి జీవన చిత్రణ గావించిన ఎల్లి నవల. తరతరాలకు సజీవ దృశ్యకావ్యం.

## రచయిత జననం :

1955 అక్టోబర్ 11 న కృష్ణా జిల్లా ఉప్పులూరు గ్రామంలో కుందేటి వెంకటేశ్వరరావు, రాధాబాయి దంపతులకు అరుణ జన్మించారు.

బట్టి కొంత డబ్బు, మొదలగునవి వాదులు ప్రతివాదులు ఇచ్చుకోవాల్సి వుంటుంది. ఇలాంటి కానుకల్ని ఒక్కసారి కాదు, పంచాయితీ జరిగిన ప్రతిసారి ఇచ్చుకోవాల్సి వుంటుంది. అలా ఇవ్వడం పంచాయితీలో వున్నవారందరికీ మర్యాద ఇచ్చినట్లుగా వాదులు, ప్రతివాదులు భావిస్తారు, ఇలాంటి కానుకలకు ఆశపడి కొందరు కులపెద్దలు సాధారణ గొడవలను, భూతాగాదాలను అన్నదమ్ముల గొడవలను వృత్తి సంబంధిత వ్యాపార గొడవలను... మొదలగు సమస్యలను పదే పదే వాయిదాలు వేస్తుంటారు.

**ముగింపు :**

ఎరుల వాళ్ళలో ఒక దురాచారంగా చాలా కాలం నుండి ఓలి ద్వారా ఎందరో స్త్రీల ఉసురు తీసుకున్న "ఓలి" ఆచారం ప్రస్తుతం ఎరుకలవాళ్ళల్లో కనుమరుగైపోయింది. కాని ప్రస్తుతం రాజస్థాన్‌లోని డిమోలి జిల్లాలో కొన్ని గిరిజన తెగల్లో నేటికిని "భార్యలను అమ్మే" ఆచారం కొనసాగుతున్నది. పెళ్ళయితే అబ్బాయిలకు సంతోషం, కాని ఎప్పుడు ఇంకొకళ్ళకు అమ్మడుపోతాయో తెలియని అమ్మాయిలకు మాత్రం పెళ్ళంటే ఒక బాధ, ఒక విచారం. సగటు సమాజంలో కష్టం వచ్చినప్పుడు విలువైన వస్తువుల్ని అమ్ముకున్నట్లుగా ఒకప్పుడు ఎరుకలవాళ్ళు భార్యల్ని ఓలిగా అప్పజెప్పడం కొనసాగింది. ఈ దురాచారం భార్యలకు ఇష్టంలేకపోయినా కొనసాగింది. ప్రస్తుతం ఎరుకలవాళ్ళు చైతన్యవంతులయ్యారు. అక్షరాస్యత శాతం పెరగకపోయినా సమాజ విలువల్ని తెలుసుకుని ఎరుకల వాళ్ళు ప్రవర్తిస్తున్నారు. ఓలి సంప్రదాయాన్ని పూర్తిగా రూపుమాపారు.

# తెలంగాణ సాహిత్యం - సమాలోచన

(పరిశోధక విద్యార్థుల సాహిత్యవ్యాసాలు)

ప్రధాన సంపాదకులు

ఆచార్య సూర్యాధనంజయ్

12. నందిని సిధారెడ్డి కవిత్వం – గ్రామీణ జీవనచిత్రణ
**– నర్రా ప్రవీణ్‌రెడ్డి** 86

13. సుంకిరెడ్డి నారాయణరెడ్డి కవిత్వం – వస్తువైవిధ్యం
**– తండ హరీష్ గౌడ్** 93

14. జూకంటి జగన్నాథం కవిత్వం – తెలంగాణ జీవితచిత్రణ
**– పచ్చిమట్ల జలంధర్ గౌడ్** 99

15. 'మత్తడి'కవితా సంకలనం – నేపథ్యాలు
**– డా. ముదావత్ వెంకటేష్** 105

16. ఉద్యమ కథల తొలి సంకలనం – తెలంగాణ చౌక్
**– యదవల్లి సైదులు** 110

17. తెలంగాణ కథ – జాతీయోద్యమం
**– ఘనపురం సుదర్శన్,** 115

18. తెలంగాణాలో 'వలస' జీవనచిత్రణ
**–వద్మాపురం క్రిష్ణ** 121

19. పొట్లపల్లి రామారావు కథలు– సామాజిక విశ్లేషణ
**– డా. బి. భీమమ్మ,** 127

20. జాతశ్రీ కథలు – వృత్తిజీవన సాక్ష్యాలు
**– డా. ఎం.దేవేంద్ర** 133

21. కాంచనపల్లి కథలు – తెలంగాణ స్థితిగతులు
**– డా. కడివెండి మమత** 138

22. తెలంగాణ గిరిజన కథా సంపుటాలు
**– పరిశీలన – పాద్య సుమన్** 143

23. తెలంగాణ కథ – ఉపాధ్యాయ వృత్తి చిత్రణ
**– డి. పద్మ** 155

23. లోకమలహరి నవలలు– సామాజికాంశాలు
**– పంచాగ్నుల రమాదేవి,** 160

24. నవీన్ నవలాత్రయం – పరిశీలన
**– భూక్యా రాజారాం** 167

25. కరీంనగర్ జిల్లా కథలు – భాషా మాండలిక పరిశీలన
**– ముత్యంపేట గంగాధర్** 174

# పొట్లపల్లి రామారావు కథలు – సామాజిక విశ్లేషణ

– డా. బి. భీమమ్మ

తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన నిప్పుకణిక, తెలంగాణ సాహిత్యంలో తనదైన ముద్రతో ముందుకు సాగిన జనజాగృత స్ఫూర్తి, తెలంగాణ స్పృహకు, అస్తిత్వానికి, ఆవేశానికి, ఆక్రోశానికి, ఆలోచనకు, పౌరుషానికి కొలమానంగా నిలిచిన ఉద్యమనినాదం పొట్లపల్లి రామారావు. 1917వ సంవత్సరం వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం, తాటికాయల గ్రామంలో జన్మించిన రామారావు బాల్యం నుండే జీవితాల్ని చాలా దగ్గర్నుండి చూడగలిగాడు అర్థం చేసుకోగలిగాడు. ఆ అనుభవం నుండి అర్థవంతమైన కథల్ని రాయగలిగాడు.

రామారావు చదివింది చాలా తక్కువ. కేవలం ఏడవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడం, బరువు బాధ్యతలు మీదపడటం వంటి కారణాల దృష్ట్యా రామారావు చదువు మధ్యలోనే ఆగిపోయింది. అట్లాగని అక్షరాలు అతడికి దూరం కాలేదు. వాగ్దేవీ కృపవలన ఏడవ తరగతిలోనే అసమానమైన ప్రతిభా పాటవాలను స్వంతం చేసుకోగలిగాడు. ఆ తర్వాత సమాజాన్ని బాగా చదివాడు. మట్టి మనుషుల బాధల్ని కన్నీళ్ళను స్పందించే హృదయంలో అర్థం చేసుకున్నాడు.

పల్లెటూరే విశ్వవిద్యాలయంగా, ప్రకృతే పాఠశాలగా రామారావు ప్రతిభ ప్రదర్శించాడు. తన అనుభవాలను పేపరుమీద రాసుకోవడం అలవాటుగా కలిగిన రామారావు అదే అలవాటును సాహిత్య సృజనగా తీర్చిదిద్దుకోగలిగాడు. ప్రకృతి ప్రేమికుడిగా, సున్నిత మనస్కుడిగా, కులమతాలను నిరసించే అభ్యుదయ శీలిగా ఎదిగాడు.

పొట్లపల్లివారు నిజాం ఫ్యూడల్ మతతత్వ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొని జైలుశిక్ష కూడా అనుభవించాడు. వారి సాహిత్యమంతా కథలు,

సమర్పించుకునేవాళ్ళు. పైగా వారికి ఏలోటు లేకుండా సేవలు చేయాల్సి వచ్చేవాళ్ళు. ఈ దయనీయమైన పరిస్థితిని రామారావు నిరసిస్తూ 'న్యాయం' కథ రాసాడు. ఈ కథ ఆనాటి పరిస్థితుల్ని తెలునుకోవాలనుకునే ఔత్సాహికులకు ప్రామాణికంగా ఉపయోగపడుతుంది.

కథలో వివిధ కులాలు, వారి కులవృత్తులు, వారి నిత్యజీవిత వ్యవహారాలు, ఆనాటి బతుకులు, మనుషుల మర్మాలు, అన్ని కూడా రచయిత అనుభవ పూర్వకంగా వివరించాడు. 1946కు ముందు వ్యక్తుల్లో క్రమంగా మొదలైన చైతన్యానికి ప్రతీకగా ఈకథను తీసుకోవచ్చు.

రామారావు రాసిన ప్రతి కథ ఆలోచనాత్మకమైనది. ప్రతి కథ వెనుక ఒక జీవితం వుంది. ప్రతి కథ వెనుక ఒక సమస్య, సంఘర్షణ, పరిష్కారమార్గం వుంది. ఇదే క్రమంలో వీరి ఇతర కథల్ని గమనిస్తే, "చిన్ననాటి ఋణం" కథలో తల్లిదండ్రుల నుండి ఇతరులకు అమ్ముడుపోయిన బాల్యం కథ కన్పిస్తుంది. ఈ కథలో బాలిక లక్ష్మి వేదన, ఈనాటి ఎందరో బాలికల బాధకు నిదర్శనంగా తోస్తుంది. "ఒంటరిచావు", ఈ కథలో ఒంటరితనం మిగిల్చే కన్నీటిబాధ కన్పిస్తుంది. ఒంటరితనం వల్ల ఓటమే తప్ప విజయం వుండదనే సూచన చేసాడు రచయిత. "వెన్న" కథ తీసుకుంటే ఈ కథ విభిన్నమైన వస్తువుతో వున్నది. ఒక చిన్నపిల్లవాడికి వెన్నమీద ఎంత కోరిక వుంటుందో, ఒక కళాకారుడికి తన కీర్తి ప్రతిష్ఠల మీద అంతే మక్కువ వుంటుందనే వాస్తవాన్ని నిర్మొహమాటంగా చెప్పాడు. ఈ విధంగా ప్రతీ కథ ఒక కొత్తకోణాలను ఆవిష్కరిస్తుంది.

రచయిత ఉపయోగించిన భాష తెలంగాణ యాసను, మాండలికాల్ని కనబర్చింది. ఒక విధంగా తెలంగాణ అస్తిత్వానికి ఈ కథ కొలమానంగా చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**


1. పొట్లపల్లి రామారావు వ్యక్తిత్వం – సాహిత్యం. – భూపాల్.
2. జైలు కథలు సంపుటి – పొట్లపల్లి రామారావు.


---


తెలుగు అధ్యాపకులు, బేగంపేట, హైదరాబాద్. చరవాణి: 8464067373.

పరిశోధనాంశం: 'ఎరుకల సంస్కృతి – సాహిత్యం'

పర్యవేక్షకులు: ఆచార్య సూర్యాధనంజయ్

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల
సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

GOVT. DEGREE COLLEGE SADASIVPET
జ్ఞానమ్ సదాశివమ్

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Telugu Literary, Culture & Language Studies

Vol. 16 - Issue. 01 - Spl. Edition - February 2019 - ISSN No. : 2456-4702

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500




# సాహిత్యం - నవరసాలు

## జాతీయ సదస్సు

తేది : 21-02-2019


ప్రత్యేక సంచిక - ప్రధాన సంపాదకురాలు :

డా॥ ఎస్. బేబిరమణి

శాఖాధిపతి, తెలుగు విభాగం,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

| | | |
|---|---|---|
| 26. జానపద సాహిత్యంలో కరుణ రస పోషణ | - పెండ్యాల భార్గవి | 86 |
| 27. రామదాసు కీర్తనలలో - భక్తి రసం | - నిమ్మ లావణ్య | 89 |
| 28. ప్రబంధ సాహిత్యంలో హాస్యరస పోషణ | - నడిమెట్ల శివశేఖర్ | 92 |
| 29. తెలుగు నవలా సాహిత్యం - నవరసాలు | - మలిపెద్ది నాగరాజు | 94 |
| 30. ప్రబంధ సాహిత్యంలో వెల్లివిరిసిన శృంగార చంద్రికల భోగవైభాగ్యం | - డా॥ పల్లి చిన్నారావు | 96 |
| 31. మను చరిత్రలో శృంగార రస పోషణ | - చామనపల్లి పృథ్వీరాజు | 102 |
| 32. నాటక సాహిత్యం - రసం - రస సమన్వయం | - శ్రీమతి రాజ్యలక్ష్మి | 105 |
| 33. భార్గవరామ చరిత్రం - వీర రసపోషణ | - జి. రమేశ్ | 109 |
| 34. ప్రబంధ కావ్యం - శృంగార రసం | - దేవసాని సోని | 112 |
| 35. శృంగార నైషధం - శృంగార రస పోషణ | - వేణు జంగిటి | 115 |
| 36. వేయి పడగలు - కరుణ, శృంగార, భక్తి రసాలు | - అవధానం సుజాత | 118 |
| 37. కవిత్రయ భారతం - రసావిష్కరణ | - డా॥ బాచిమంచి వెంకటేశ్వర్లు | 122 |
| 38. నవరస మిశ్రితం - ప్రభావతీ ప్రద్యుమ్నం | - డా॥ పి. లలితవాణి | 125 |
| 39. కరుణరసాత్మక నవల 'మూగవాని పిల్లనగ్రోవి' | - డా॥ ఎం. రమేశ్ బాబు | 129 |
| 40. శివకవుల సాహిత్యం - రసవాదం | - నందిగామ నిర్మలకుమారి | 132 |
| 41. కె. సభా కథలు - కరుణరసం | - వారణాసి మల్లీశ్వరి | 137 |
| 42. భాగవతంలో అద్భుత రసం | - కుమ్మరి ఎల్లప్ప | 140 |
| 43. "దంపతుల ప్రథమ కలహం" కథలో "కరుణ రసం' | - డా॥ బి. భీమమ్మ | 143 |
| 44. కవిత్రయ భారతం - నవరస రమ్యం | - డా. పి.వి. ఉమాశశి | 146 |
| 45. నానారసాభ్యుదయోల్లాసము | - డా. ఎన్. మృదుల | 150 |
| 46. రంగనాథ రామాయణం, మొల్ల రామాయణాలలో నవరసాల పరిశీలన | - శివునూరి చంద్రశేఖర శర్మ | 153 |
| 47. తిక్కన మహాభారతంలో నవరసాలు | - యం. స్వర్ణలత | 159 |
| 48. జానపద గేయాలు - హాస్యరసం | - నండూరి అనంతలక్ష్మి | 162 |
| 49. నన్నయ్య భారతం - మధుర రస గుణాలు | - ఎల్. రేఖ | 165 |
| 50. జానపద పురాణ సాహిత్యంలో రస చర్చ | - కొండిగారి బుచ్చయ్య | 170 |
| 51. యం.డి. సౌజన్య నాటికలు - రస పోషణ | - డా॥ బూసి వెంకటస్వామి | 174 |
| 52. భానుమతీ రామకృష్ణ గారి అత్తగారి కథలు - హాస్యం | - డాక్టర్ వై. శ్రీలత | 179 |

# “దంపతుల ప్రథమ కలహం” కథలో “కరుణ రసం’

- డా॥ బి. భీమమ్మ అధ్యాపకురాలు, తెలుగు విభాగం, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బేగంపేట్, హైదరాబాద్.

తొలి తెలుగు కథారచయిత్రిగా వెలుగులోకి వచ్చిన భండారు అచ్చమాంబ రాసిన “దంపతుల ప్రథక కలహం” కథలో ఓ వెచ్చని సెలయేర్రై, ఓ చల్లని చిరుగాల్లై, ఓకమ్మని లాలిపాట్లై, కరుణరసాన్ని ఒలికించి... ఆపై ఓ సంసార సంగీత వీణాతంత్రుల్ని మృదుమధురంగా మోగించింది. ఈ కథ 1902 లో రచించబడింది. హిందూసుందరి పత్రికలో ప్రచురింపబడి, ఎందరో దంపతులకు ఆదర్శంగా నిలబడింది.

కథలో ప్రధానంగా లలిత, నారాయణరావు దంపతులతో పాటుగా పార్వతమ్మ పాత్ర కనిపిస్తుంది. లలిత నారాయణరావులకు పెళ్ళయి రెండు నెలలు కావొస్తుంటుంది. నారాయణరావు మృధుస్వభావి భార్యను అమితంగా ప్రేమిస్తాడు. లలిత మంచిపిల్ల, కాని కొంచెం పెంకిస్వభావం, బాలచాపల్యం తగ్గలేదు. దీంతో ప్రతి చిన్న విషయానికి కోప్పడటం, తాను అనుకున్నదే జరగాలనుకోవడం, వంటి మొండితనం భర్తకు విసుగు తెప్పిస్తుంటుంది. భార్య ప్రవర్తన అతడికి బాధను కలిగిస్తుంటుంది. ఈ క్రమంలో పార్వతమ్మ పాత్ర లలితలో మార్పు కోసం ప్రయత్నిస్తుంది. ఈమె లలితకు స్వయనా అమ్మమ్మ. తన జీవితంలో జరిగిన యదార్థ సంఘటనను మనవరాలికి తెల్పి, ఆమె సంసారాన్ని చక్కదిద్దాలనుకునే తాపత్రయం ఈ పార్వతమ్మలో మెండుగా కనిపిస్తుంది. ఈవిధంగా ముగ్గురు వ్యక్తుల మధ్య సాగిన కథా విధానంలో నారాయణరావు పాత్ర పూర్తిగా కరుణ రసభరితమై కనిపిస్తుది. లలిత ప్రవర్తనలో భీభత్సం కనిపించినప్పటికీ, చివరక కరుణరసమే పైచేయి అవుతుంది. ఒక అమ్మమ్మ పార్వతమ్మలోనూ కరుణరసమే కన్పిస్తుంది. అటు తన మనవరాలికోసం, ఇటు తన జీవితం కోసం పార్వతమ్మ కరుణరసానికే ప్రాధాన్యత ఇస్తూ కథానియికలా గోచరిస్తుంది. కథా వివరాల్లోకి వెళ్తే... “నేను పెండ్లాడిన భార్యనునే గాని, దాసిని కాను, వివాహమాడుట వల్లనను భర్తకు దాసినగుదునాయేవి?” అంటూ కథ ప్రారంభం అవుతుంది. అప్పుడు అమ్మమ్మ పాత్ర పార్వతమ్మ “లలితా! నీవు వెఱ్ఱిదానవా యేమి? ముసలి దానిని నా మాట నించుక వినుము. నీవిటువంటి మాటలనగూడదు...” అంటూ మనవరాలికి సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుంది.

ఇక్కడ కథ చదివిన పాఠకుడు లలిత పాత్రలో విపరీత ధోరణిని తప్పకుండా గ్రహిస్తాడు. కథా ప్రారంభంలో పాఠకుడు పొరబడే అవకాశం వున్నా, కథ మొత్తం చదివాక లలిత సున్నితమైన మనస్తత్వంగా అర్థం అవుతుంది.

కథలో నారాయణరావు నాటకశాలకు వెళ్ళి నాటకం చూడాలనుకుంటాడు. విషయాన్ని స్నేహితులతో చర్చించి సతీసమేతంగా నాటకశాలకు రమ్మంటాడు. విషయాన్ని భార్యకు చెప్పి ఆమెలో ఆనందాన్ని చూడాలనుకుంటాడు. తీరా ఇంటికి వెళ్ళి విషయాన్ని చెప్పిన నారాయణావుకు నిరాశ ఎదురౌతుంది. బాధ, ఆవేదన, కోపం... ఇవన్నీ చుట్టుముట్టి వేధిస్తాయి. ఎందుకంటే లలితలో ఆనందాన్ని చూడాలని వచ్చిన నారాయణరావుకు “మరొక్కరే చూడ బొండు టిక్కట్లు కొననప్పుడు నన్నడిగితిరా! నేడు నేను వచ్చుటకు వీలులేదు. వేరొక స్థలమునకు బోవలయును” అన్న భార్య మాటలు మనస్తాపం కలిగిస్తాయి. ఇద్దరి మధ్య కాసేపు వాదన జరుగుతుంది. లలిత నాటకశాలకు వెళ్ళక పోవడానికి పెద్ద కారణాలు ఏమి కనబడవు. ఆమె పొగరే ఒక కారణంగా కనిపిస్తుంది. దీంతో అతడొక్కడే నాటకశాలకు వెళ్తాడు. అందరు సతీసమేతంగా వస్తారు. తానొక్కడే ఒంటరిగా కూర్చుని నాటకాన్ని చూడలేకపోతాడు. అన్య మనస్కుడిగా వుంటాడు. అతడి వ్యక్తిగత వివరాల్లోకి వెళ్తే అతడొక పెద్ద ఉద్యోగి. నెలకు 100 రుపాలయ జీతం

ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, సదాశివపేట.

తారాస్థాయికి చేరిపోతుంది. ఈ క్రమంగా పాఠకుడు ఉద్వేగానికి లోనవుతుంటే మన కథానాయిక లలిత దీపం పట్టుకుని నెమ్మదిగా ఇంటి బయటకు వస్తుంది. ఆమె ఇంటి ముందు వున్న పంచపాకలోకి వచ్చిరాగానే అక్కడ ఎవ్వరో పడుకుని వున్నట్లుగా చీకటిలోంచే కనిపెడు తుంది. ఎవ్వరా అని దగ్గరకు వెళ్ళి వెళ్ళగానే భర్తగా అర్థ మౌతుంది. అంతే! అందకటి ఆమె ఆందోళన ఒక్కసారిగా పటాపంచలైపోతుంది. ఎదలోతుల్లోంచి దుఃఖం ముంచుకు వస్తుంది. వెంటనే భర్త పాదాలపై పడ్తుంది. తనని క్షమించమని ఏడుస్తుంది. ఆ స్పర్శకు ఒక్కసారిగా హఠాత్తుగా లేచిన నారాయణరావు భార్య తీరుకు ముందు ఆశ్చర్యపోతాడు. తన కోపాన్ని ఇంట్లోకి రాకుండా అలక లగా ప్రకటించిన నారాయణ అతి తక్కువ కాలంలోనే లలితలో వచ్చిన మార్పుకు ఎంతో సంతోషిస్తాడు. గర్వ పడుతాడు. చివరకు లలితను ఓదారుస్తాడు. ఆ విధంగా వారి కలహాల కాపురం కమనీయమై రమణీయమై విల సిల్లుతుంది.

## ముగింపు :

భార్య భర్తలు ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఒకచోట మూడుముళ్ళ బంధంతో కలిసి ఒక్కటౌతారు. సాధా రణంగా ప్రతి సంసారంలో గొడవలు అనివార్యమే. కాని ఈ గొడవలు చిలికి చిలికి గాలివాన కాకూడదు. తొలకరి జల్లుల్లా కురిసి ఆగిపోవాలి. అప్పుడే ఆ సంసారం నిండు నూరేళ్ళు వర్ధిల్లుతుంది అనే సందేశం ఈ కథలో కని పించింది.

ముఖ్యంగా "మార్పు" అనే సంసారంలో ఎంత అవ సరమో లలిత పాత్ర నిరూపించింది. అట్లాగే ఓపిక, ప్రేమ, నమ్మకం, ఆప్యాయత... వంటివి సంసారం నిల బడటంలో ఎంత అవసరమో నారాయణరావు పాత్రలో కనిపించింది.

ఉదాత్తమైన పెద్దరికం, నీతి పుస్తకం వంటి మన స్తత్వం, సర్దిచెప్పే స్వభావం ఇవన్నీ అమ్మమ్మ పాత్ర పార్శ్వ తమ్మలో కనిపించాయి.

## ఆధార గ్రంథాలు :

శతాధిక రచనల సమాహారం, తెలంగాణ రచయిత్రుల కథలు, పేజి నెం.1-7.

❖ ❖ ❖

# వసుధ నర్తనము



## ప్రపంచ నృత్య దినోత్సవ ప్రత్యేక సంచిక - 2019


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి

(భాషా సాంస్కృతిక శాఖ)

విజయవాడ

# విషయ సూచిక


1. కూచిపూడి నృత్య రూపకాలలో సామాజిక స్పృహ 1
-డా॥ అమలాపురం కన్నారావు

2. రామకృష్ణగారి దృక్పథం - శాస్త్రీయ నృత్యంలో జానపద మూలాలు 11
- డా॥ సి.ఎన్. గోపీనాథ్ రెడ్డి

3. కడప జిల్లా డప్పుల నృత్యం - ప్రదర్శనా పద్ధతులు 18
-ప్రొఫెసర్ రాంప్రసాద్ రెడి

4. జానపదుల పౌరాణిక పరిజ్ఞానానికి ప్రతీక - చెక్క భజన కళారూపం 21
- డా॥ ఎస్. చిన్నరెడ్డయ్య

5. అనంతపురం జిల్లా ప్రత్యేక కళారూపం ఉరుము నృత్యం 26
-డా॥ పి. రమాదేవి

6. పేరిణి నర్తనము - లాస్యతాండవయుక్తం 30
-డా॥ సువర్చలా దేవి

7. చిత్తూరు జిల్లా జానపద నృత్యాలు 37
-డా॥ ఎన్. ఈశ్వర రెడ్డి

8. పేరిణి-పంచాంగాలు-పరిణామక్రమం 48
-పేరిణి కుమార్

9. పోతురాజు నృత్యం 56
- డా॥ బి. భీమమ్మ

10. వీరముష్టి- వీరనాట్యం 59
- యం. మాధవి

11. నాట్యశాస్త్రాది గ్రంథాలు-తెలుగు అనువాదకుల కృషి 64
-డా॥ ఆర్. వాసుదేవ్ సింగ్

12. గొండుల దండారి, గుసాడి నృత్యాలు 71
- డా॥ నూల నాగరాజు

13. కూచిపూడి యక్షగానాల విశిష్టత 74
- డా॥ శ్రీదేవి

14. నాట్యాభ్యాసం - నాడు నేడు 86
- డి. కనక విజయలక్ష్మి

15. నాట్యకళలో స్త్రీల ప్రాముఖ్యత 90
- ఇందుమతి గంటి

16. గొల్ల కురుమల సంప్రదాయం - ఒగ్గుడోళ్ళ నృత్యం 94
- దూదిమెట్ల శ్రీనివాస్

# పోతురాజు నృత్యం

- డా॥ బి. భీమమ్మ
తెలుగు అధ్యాపకురాలు
డిగ్రీ మహిళా కళాశాల, హైదరాబాద్

పోతురాజును కొన్ని ప్రాంతాల్లో పోతరాజు అని కూడా అంటారు. ఈ పోతురాజు గ్రామదేవతల తమ్ముడుగా జానపదులు నమ్ముతారు. ఈ గ్రామదేవతలు మొత్తం ఏడుమంది అని జానపదుల విశ్వాసం. వీరు వరుసగా ఎల్లమ్మ, పోషమ్మ, గౌరమ్మ, గజ్జెలమ్మ, బాలమ్మ, మైసమ్మ, మాంకాళమ్మ. ఈ ఏడుగురిని జానపదులు తమ కులదైవాలుగా, గ్రామ దేవతలుగా ఆరాధిస్తుంటారు. వీళ్ళకు తమ్ముడిగా జన్మించిన వాడే పోతురాజు.

**పోతురాజు వేషం-పూర్వాపరాలు :**

ఏడుగురు గ్రామదేవతలకు తమ్ముడిగా జన్మించిన పోతురాజు ఎందుకు ఆవేషం ధరిస్తాడు అనే సంగతి చాలామందికి తెలియదు. ఈ వేషం వెనుక చాలా కథలు ప్రచారంలో వున్నాయి. కథలు ఎన్నయినా వాటి పరమార్థం ఒక్కటే. ఆ ప్రకారం భారతీయ సంస్కృతిలో ఇంటి మగపిల్లవాడికి ఒక ప్రత్యేకస్థానం వున్నది. వంశోద్ధారకుడు అనే గుర్తింపు వున్నది. ఈ క్రమంలో ఇంటి ఆడపిల్లలకు రక్షణగా వుండి కాపాడేవాడు అని ఆడపిల్లలకు అన్నివిధాలా అండదండల్ని అందించేవాడు అని, ఆడపిల్లలకు పసుపు కుంకుమల సౌభాగ్యాన్ని పర్వదినాల వేళ కానుకలుగా అందించేవాడు అని మగపిల్లాడి బాధ్యతల్ని గుర్తిస్తుంటారు. గ్రామీణుల్లో ఇట్లాంటి విశ్వాసాలు నేటికినీ ఎక్కువే. కాబట్టి తమ విశ్వాసాల్ని తరతరాలుగా పాటిస్తూ వస్తున్నారు. గ్రామ సంస్కృతిలో కనిపించే గ్రామదేవతల పండుగల సమయాల్లో కనిపించే ఈ పోతురాజు సమాజానికి తన విన్యాసాలతో ఇదే సందేశాన్ని అందిస్తాడు. ఇట్లాంటి సోదరుడు ఒక్కడు వుంటే చాలు సమాజంలో అంతా భయపడాల్సిందే అని సూచనలు అందిస్తాడు. అన్నదమ్ముళ్ళు పోతురాజులా అక్కచెల్లెళ్ళను అన్నివిధాలుగా కాపాడాలనే వివరణను ఈ పోతరాజులో మనం గమనించవచ్చు.

**పోతురాజు వేషం అర్హతలు :**

ఇదొక ఆసక్తికరమైన అంశం. ఈ సమాచారం తెలిసినవాళ్ళు తక్కువ. వివరాల్లోకి వెళ్తే... పోతురాజు వేషం ధరించడానికి గ్రామీన ప్రాంతాల్లో కులం, వంశం లెక్కలోకి తీసుకోబడుతాయి. తరతరాలుగా వాళ్ళే పోతురాజులుగా వేషం ధరిస్తూ వస్తుంటారు. ఈ కులాల్లో ఎక్కువగా చాకలి మంగలి మాదిగలు, మాలలు, మాలదాసరులు, కులస్థులు వుంటారు.

పోతురాజువేషం వేసే వ్యక్తులు కొన్ని నియమనిష్టలు పాటించవలసి వుంటుంది. ఈ క్రమంలో పోతురాజు వేషం ధరించే రోజు తలరాస్నానం చేయాలి. ఉపవాస పరీక్షలో వుండాలి. అలంకరణ సామాగ్రికి పూజ చేయాలి. ఆకలితో విన్యాసాలు చేయడం కష్టం కాబట్టి పళ్ళరసాల వంటివి తీసుకునే వెసులుబాటు వున్నది. అర్హత విషయానికి వస్తే శారీరక ధారుద్యం వుండాలి. ఆకలిని ఓర్చుకునేశక్తి వుండాలి. మంచి గురువు దగ్గర విన్యాసాలకు సంబంధించి శిక్షణ తీసుకొని వుండాలి. ఈ శిక్షణలో భాగంగా హావభావాల్ని ప్రత్యేకంగా నేర్పిస్తారు. మంత్ర తంత్రాలు వుండవు.

**ప్రత్యేక అలంకరణ :**

గ్రామదేవతల ఉత్సవాల్లో ప్రధానంగా ఆకర్షణంగా పోతురాజు కన్పిస్తాడు. ఒళ్ళంతా పసుపు, కుంకుమలు దిద్దుకుని, కాళ్ళకు గజ్జెలు, పూసలదండలు, చిన్నలంగోటి, చేతిలోకొరడా. పట్టుకుని విన్యాసాలు చేసే పోతురాజు అలంకరణలో ఎక్కువగా పసుపువర్ణం కన్పిస్తుంది. ఆ పసుపును ఎట్లా పూసుకుంటారు ? ఏవిధంగా అది శరీరానికి గంటల తరబడి అతుక్కుపోయి కనిపిస్తుందో కొందరికి



తుంటాడు. కొరడాను గుండ్రంగా తిప్పుతూ, నాలుకను బయటకు చూపిస్తూ, భయంకరంగా ఆడిస్తూ భయం పుట్టిస్తాడు. నృత్యం చేసే విధానాన్ని గమనిస్తే... ఇదొక తీన్‌మార్. కాళ్ళను ముందుకి వెనక్కి ఆడిస్తారు. కాళ్ళతో పాటుగా చేతుల్ని కిందకు మీదకు తిప్పుతారు. చేతుల్లో కత్తుల్ని కూడా నృత్యంలో భాగంగా ధరిస్తారు. వేపమండల్ని ఆడిస్తారు. నడుమును లయబద్ధంగా కదుపుతారు. ఈ నృత్యం ప్రధానంగా అడుగులమీద, హావభావాలమీద ఆధారపడి వుంటుంది. రెండు అడుగులు ముందుకు వేస్తే మూడు అడుగులు వెనక్కి వేస్తారు. వేగం ఎక్కువగా వుంటుంది. ఈ నృత్యం ఎక్కువగా గ్రామీణుల్ని ఆకర్షిస్తుంది. ఈ నృత్యం కోసం వీళ్ళు ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటారు. సహజంగా ఇట్లాంటి అడుగులు వేసేటప్పుడు చాలావరకు బయటివాళ్ళు తడబడుతారు. కొందరు సిగ్గుపడుతారు. కాని పోతురాజుల మాత్రం చాలా హుషారుగా డప్పులమోతకు అనుగుణంగా, కేకలు వేస్తూ, ఈలలు వేస్తూ హుషారెత్తిస్తుంటారు. పోతురాజులు కొందరు నేలమీద పడుకుని విన్యాసాలు చేస్తుంటారు. వీళ్ళు కాళ్ళను గుండ్రంగా తిప్పుతూ, ఒంటి కాలి మీద ఒరువును వుంచి సాహసోపేతంగా ఆడుతారు. మరికొందరు పోతురాజులు కాళికాదేవిని తనుసరిస్తారు. ఇంకొందరూ పోతురాజులు శివతాండవాన్ని చేస్తూ త్రిశూలం తిప్పుతూ, చేతిలో అగ్ని కుంపటిని కూడా ధరిస్తూ నృత్యం చేస్తారు. కొందరు పోతురాజులు ఏడుగురు అక్కచెల్లెళ్ళులైనా గ్రామ దేవతల హావభావాల్ని ప్రదర్శిస్తూ వినూత్నంగా ఆడుతారు. ఇదంతా ఎంతో కష్టపడి పోతురాజులు నేర్చుకుంటారు. ఎక్కడా కూడా హావభావాలు తప్పవు. చక్కని అభియనం వుంటుంది. వాళ్ళు నటిస్తున్నప్పటికీ జీవిస్తున్నట్లుగా వుంటుంది.

**ముగింపు :**

పోతురాజులు శివభక్తులుగా వుంటారు. గ్రామ దేవతలు అమ్మవారి స్వరూపం బట్టి పోతురాజులు శివారాధన వైపు మొగ్గుచూపుతారు. వీళ్ళకు శారీరకంగా చాలాశ్రమ వుంటుంది. పండుగ దినాల్లో బాగానే సంపాదించుకుంటారు. మిగతా దినాల్లో వివిధ ఉద్యోగాల్ని చేసుకుంటారు. వీళ్ళు కూడా గొప్ప కళాకారులు. ఈ కళాకారుల్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. పోతురాజుల కళ అంతరించిపోకుండా వుండాలంటే కళాకారుల బృందానికి విశిష్ట స్థానాన్ని కల్పించాలి. నెలసరి జీతాల్ని గౌరవ వేతనంగా ప్రకటించాలి. అప్పుడు వారి వృత్తి ప్రవృత్తి రెండూ వికాసం పొందుతాయి.